గౌరవనీయ న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు

రిట్ పిటిషన్ నెంబర్లు. 29565/2014, 54 మరియు5021/2015

**ఉమ్మడి ఉత్తర్వులు:–**

పిటిషనర్ల తరపున విద్యావంతుడైన న్యాయవాది, సింగరేణి కొల్లిరియస్ లిమిటెడ్ తరపున విద్యావంతుడైన స్థాయి న్యాయవాది (స్టాండింగ్ కౌన్సిల్) వాదనలు వినిపించారు. ఈ మూడు రిట్ పిటిషన్లు సింగరేణి కొల్లిరియస్ కంపెనీ లిమిటెడ్ రవాణా కాంట్రాక్టు తీర్పు మూలకంగా ఈ ఉమ్మడి ఉత్తర్వులతో తీర్పు చేయడమైనది.

డబ్ల్యు.పి.నంబరు.29565/2014లోని పిటిషనరును తేదీ.02.12.2009న టెండరు ప్రక్రియలో పరిశీలన జరిపిన తర్వాత విజయవంతమైన వేలందారుగా నిర్ణయించి 3½ సంవత్సరాలపాటు రోజుకు 12/16/24 గంటల చొప్పున లెక్క గట్టి కాంట్రాక్టు ఇవ్వబడింది. ప్రతివాదులు 30.06.2014న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం కాంట్రాక్టు గడువు తీరగానే పూర్వ నిబంధనలు, ఒప్పంద షరతుల మీద మరో ఆరు నెలలు అనగా 31-12-2014 వరకు కాంట్రాక్టు పొడిగించబడింది. ఇది ఇలా ఉండగా ప్రతివాదులు కొత్త టెండర్లు పిలవడం ఆరంభించి 11.09.2014న టెండరు నోటీసును వెలువరించిన చర్యను నిరసిస్తూ ఈ రిట్ పిటిషను దాఖలు చేయడమైంది.

ఈ కోర్టు తేదీ.26.09.2014న ఉత్తర్వులు వెలువరిస్తూ టెండరు ప్రక్రియ కొనసాగించాల్సింది గాను, కాని తుది నిర్ణయం మాత్రం తదుపరి ఉత్తర్వులకు లోబడి ఉండాలని ఆదేశించింది.ఈ కోర్టు 17.10.2014న వెలువరించిన మరొక ఉత్తర్వు ఈ విధంగా ఉంది :

"కాంట్రాక్టు నిబంధనలు, ఒప్పంద షరతులలోని క్లాజ్-సి ప్రకారం పిటిషనరుకు ఇచ్చిన కాంట్రాక్టును మరల 1½ సంవత్సరాల వరకు పొడిగించవచ్చా అనే విషయం నిర్ణయించడంలో ప్రతివాది నెం. 1

తనకున్న విచక్షణాధికారాన్ని ఉపయోగించాలి. కాంట్రాక్టు మరో ఆరు నెలల పాటు పొడిగించడం వల్ల పిటిషనర్ వాహనాల స్థితి పట్ల ప్రతివాదులు తృప్తి చెందినట్లుగా భావించాల్సి ఉంటుంది. పిటిషనర్ వాహనాలను తదుపరి పరీక్షలు చేయకుండా మరియు కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించడానికి వాహనాల స్థితి బాగులేదని అభిప్రాయ పడనప్పుడు ప్రతివాదులు కొత్తగా టెండరు ప్రకటన ఇచ్చి ఉండాల్సింది కాదు." ఇంతలో, డబ్ల్యు.పి.నంబరు.39438/2014లోని రిట్ పిటిషనరుని వేలంపాటకి పరిశీలించనపుడు, ఈ కోర్టు సదరు రిట్ పిటిషనను 23-12-2014న పరిష్కరిస్తూ అందులోని పిటిషనరును తన నివేదన పత్రాన్నిరెండవ ప్రతివాదికి సమర్పించాల్సింది గాను మరియు అందులోని రెండవ ప్రతివాది దాన్నిపరిశీలించి తగిన ఉత్తర్వులు పిటిషనరుకు అందజేయవల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

దాంతో, డబ్ల్యు.పి.నంబరు.39438/2014లోని పిటిషనరు ఆ విధంగా 27-12-2014న నివేదన పత్రం సమర్పించడం జరిగింది.అయితే, సదరు నివేదన పత్రం పరిశీలించకుండా, 12 అంశాలకు సంబంధించిన పనుల ధరల వేలంపాటు 30-12-2014న వెల్లడి చేయడంతోపాటు డబ్ల్యు.పి.నంబరు. 54/2015లోని పిటిషనర్లను ఆ 12 అంశాలకు సంబంధించిన పనులు చేపట్టడానికి విజయవంతమైన వేలందారులుగా నిర్ణయించబడ్డారు. దాంతో డబ్ల్యు.పి.నంబరు.39438/2014లోని పిటిషనరు కంటెంప్ట్ కేసు దాఖలు చేయగా, 27.12.2014న సమర్పించిన నివేదనని పరిశీలించకుండా ధరల వేలంపాటు వెల్లడించారని, ప్రతివాదుల నివేదనని గుర్తించడం జరిగిందని, సదరు నివేదన పత్రాన్ని పరిశీలించగా, కంప్యూటర్స్ లో సాంకేతిక లోపం కారణంగా వాళ్లు డబ్ల్యు.పి.నంబరు.5021/2015లోని పిటిషనరుని ఆ 12 అంశాలకు సంబంధించిన పనులు చేపట్టడానికి జయ ప్రదమైన మరియు తగిన టెండరుగా ప్రకటించారని, దానిని డబ్ల్యు.పి.నంబరు. 5021/2015లోని మూడవ ప్రతివాదిని సదరు 12 అంశాలకు సంబంధించిన పనులు చేపట్టడానికి కనిష్ఠ టెండరుగా వెల్లడించారు.

ఇక ఇప్పుడు తుది తీర్పు ఇవ్వడానికి రిట్ పిటిషన్లు విచారణకు వచ్చినపుడు, డబ్ల్యు.పి.నంబరు.29565/2014లోని పిటిషనర్ల తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ టెండరు షరతులు నిబంధనలు 2010లోని క్లాజ్ (1) ననుసరించి పిటిషనరు కాలపరిమితి పొడిగింపునకు అవార్హుడని మరియు 30-07-2014. తేది నివేదన పత్రం పరిశీలించకుండా టెండర్లని పిలవడం జరిగిందని కోర్టుకు నివేదించాడు.

టెండరు షరతులు, నిబంధనలలోని క్లాజ్ (1) ఈ విధంగా ఉంది:

"తొలిసారి కాంట్రాక్టు 3½ సంవత్సరాలపాటు చెల్లుబాటువుతుంది. వాహన నిర్వహణని బట్టి కాంట్రాక్టును మరో 1½ సంవత్సరాలు పొడిగించవచ్చు. టెండరర్ అధునాతన నమూనా వాహనాన్ని అనగా, వాహనం పరిశీలన తేదీ నాటికి మొదటి సారి రిజిస్ట్రరై ఉండాలి. శాశ్వత రిజిస్ట్రేషన్ మరియు రవాణా అధికారులు ధృవీకరించే చెల్లదగ్గ సామర్థ్యంగలవే వినియోగించడానికి అనుమతించబడతాయి మరియు తాత్కాలిక రిజిస్ట్రేషన్లు అనుమతించబడవు. వాహన పత్రాలను డ్రైవర్ అన్ని వేళలా అందుబాటులో ఉంచుకోవాలి."

సింగరేణి కొలీరీస్ కంపెనీ లిమిటెడ్ తరపున విద్యావంతుడైన స్థాయి న్యాయవాది (స్టాండింగ్ కౌన్సిల్) వాదనలు వినిపిస్తూ షరతులు నిబంధనలలోని సదరు క్లాజ్ ను కాంట్రాక్ట్ పునరుద్ధరించడానికి నిబంధనగా చూడకూడదు. కానీ కాంట్రాక్టు షరతు నిబంధనలలోని క్లాజ్ 47 రీత్యా ఆరు నెలలు పొడిగింపు మంజూరు చేయబడింది. డబ్ల్యు.పి.నంబరు. 29565/2014 లోని పిటిషనరు ఓ హక్కుగా ఎలాంటి పునరుద్ధరణకు అర్హుడు కాదు.

షరతులు, నిబంధనలలోని క్లాజ్ (1)ను పరిశీలించను. పిటిషనరుకు కాంట్రాక్టు

పునరుద్ధరణ అనేది ఆటోమేటిక్ కాదు. అందువల్ల డబ్ల్యు.పి.నంబరు.29565/2014లో పిటిషనరుకు ఎలాంటి హక్కు లేదు మరియు ప్రతివాది –కంపెనీ కొత్త టెండర్ల ఆహ్వానించవచ్చు.నిజానికి డబ్ల్యు.పి.నంబరు.29565/2014లోని పిటిషనరు, అదే, కొత్త టెండరు ప్రక్రియలో పాల్గొని జయప్రదం కానంత మాత్రాన, ప్రతివాదుల – కంపెనీ టెండర్లని ఆహ్వానించడానికి తగదంటూ వాదనలు వినిపించడానికి లేదు. అందువల్ల డబ్ల్యు.పి.నంబరు. 29565/2014 కొట్టివేయదగినది.

డబ్ల్యు.పి.నంబరు.54/2015లో 30.12.2014న జారీ చేసిన ప్రొసీడింగ్స్ ను ప్రయోజనకరంగా మలచుకునే నిమిత్తం దాఖలైంది. దానికి అనుగుణం గానే డబ్ల్యు.పి.నంబరు.54/2015లోని పిటిషనర్లు 12 అంశాలకు సంబంధించిన సమస్త పనులకు గాను, కనిష్ఠ టెండర్లుగా ప్రకటించబడ్డారు, డబ్ల్యు.పి.నంబరు.5021/2015లో 27-12-2014న డబ్ల్యు.పి.నంబరు.39438/2014లో 23.12.2014 నాటి ఉత్తర్వుల ననుసరించి మూడవ ప్రతివాది దాఖలు చేసిన నివేదన పత్రము పరిశీలనలో ఉన్నది.

ప్రతివాది –కంపెనీ కంప్యూటర్లలో తలెత్తిన సాంకేతిక లోపాన్ని కనుగొనడంలో దాన్ని సవరించి 24-02-2015న ప్రొసీడింగ్స్ లు వెలువరిస్తూ డబ్ల్యు.పి.నెం.5021/2015లోని మూడో ప్రతివాదిని ఐటెమ్ నంబరు.12కు సంబంధించి కనిష్ఠ టెండరర్ గా ప్రకటించింది.

ఆ పరిస్థితులల్లో డబ్ల్యు.పి.నంబరు.5021/2015లోని పిటిషనర్ ఆరోపణ, పొరపాటుకు ఆధారం చేసుకొని నిలబడడమన్నది జరగదు. అందువల్ల డబ్ల్యు.పి.నంబరు.5021/2015 కూడా కొట్టివేయదగినది.

పై రెండు పిటిషన్లు పరిష్కరింపబడడంతో డబ్ల్యు.పి.నెం.54/2015లోని వ్యాజ్యం అర్హత కోల్పోయింది.

ఇక ఇప్పుడు, టెండర్ల ప్రక్రియ నిర్ణయాన్ని మొదలు పెట్టి టెండరు నోటీసులోని ముందస్తూ నిబంధనలననుసరించి ప్రతివాది కంపెనీ పనులను నిర్ణయించవచ్చు.

మూడు రిట్ పిటిషన్లు తదనుగుణంగా కొట్టివేయబడినవి.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

(ఎ. రామలింగేశ్వర రావు, న్యాయమూర్తి )

తేదీ.09.06.2015